## స్వాతంత్ర్య సమరయోధులు కాశీనాథుని నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

..సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.



**ఆంధ్ర ప్రగతి డోన్ మే 01:** డోన్ పట్టణం సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం ద్వారా మహాత్మా గాంధీ శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని దేశబంధు అనే బిరుదును పొందిన కాశీనాథుని నాగేశ్వరరావు జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి ముందుకు.!

--పార్టీ బలోపేతంపై అభిరుచి మధు ఫోకస్.

--నంద్యాల జిల్లా బీజేపీ కమిటీలో నూతన నియామకాలు.

..నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా, సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసేందుకు నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో కొత్తగా పలువురికి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం సమర్థులైన నాయకులకు ఈ బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా:బెక్కెం నాగేశ్వర రెడ్డి (నంద్యాల నియోజకవర్గం)ఎ. మనుప్రియ రెడ్డి (ఆళ్లగడ్డ నియోజకవర్గం)ఇ. శంకర్ గౌడ్ (నందికొట్కూరు నియోజకవర్గం)జిల్లా కార్యదర్శులుగా: గుడూరు రవి కుమార్ రెడ్డి (నందికొట్కూరు నియోజకవర్గం)అంబటి సుబ్బారెడ్డి (డోన్ నియోజకవర్గం)బి. శరత్ చంద్ర కుమార్ (బనగానపల్లె నియోజకవర్గం)పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడే వారికే ఈ పదవులు దక్కాయని, నూతన కార్యవర్గం జిల్లాలో పార్టీ విజయానికి కృషి చేయాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు. ఈ నియామకాల పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# పదవ తరగతి ఫలితాల్లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం.!




## విద్యార్థులను జ్ఞాపికలతో సత్కారం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 01:**

పదవతరగతి ఫలితాల్లో సి శాంతినికేతన్ విద్యార్థుల విజయం గర్వించదగ్గ విజయమని పాఠశాల చైర్మెన్ సుధాకర్ పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో అత్యధికంగా మార్కులు సాధించిన శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులకు అభినందన కార్యక్రమమును శుక్రవారం సంజీవనగర్ శ్రీ సంకల్ప్ పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సుధాకర్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థల విద్యార్థులు సాధించిన ఈ విజయం గర్వించదగినది అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పాఠశాల పరీక్షా విధానాలలో వినూత్న మార్పులు చేస్తూ వారిని పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులను చేయడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు. ఈ ఫలితాలను పునాదిగా చేసుకొని రాబోవు రోజులలో మరింత శ్రద్ధతో మార్కులు సాధించడానికి ప్రయత్నించాలని విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా ఎస్ ఎస్ సి పరీక్షలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమము లో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.









